అనాథశవానికి అంత్యక్రియలు

ఖలీల్‌వాడి, అక్టోబర్ 16 : నగరంలోని భిక్షాటన చేస్తూ జీవించే గుర్తు తెలియని ముస్లిం వ్యక్తి మృతిచెందగా.. ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు గురువారం అంత్యక్రియలు నిర్వహించారు. ఐదు రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందాడని, సంబంధీకులు ఎవరూ లేకపోవడంతో నాలుగో టౌన్ ఎస్సై శ్రీకాంత్ సూచన మేరకు నగరంలోని బాబాన్‌సహబ్ పహాడ్ వద్ద ఉన్న శ్మశానవాటికలో ముస్లిం సంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు నిర్వహించినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ, జామాతే ఇస్లామి మూవ్‌మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ ప్రతినిధులు, నాలుగో టౌన్ సిబ్బంది నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

'ప్రజాస్వామ్యాన్ని ఖూనీచేస్తున్న కేంద్రం'

సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి రమేశ్‌బాబు

రుద్రూర్, అక్టోబర్ 16 : జమిలి ఎన్నికల పేరుతో కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నదని సీపీఎం జిల్లా కార్యదర్శి రమేశ్ బాబు అన్నారు. రాష్ట్రాల హక్కులపై కేంద్ర ప్రభుత్వం పెత్తనం తగదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీలు అమలుచేయకపోతే పార్టీ ఆధ్వర్యంలో ప్రజాపోరు తప్పదని హెచ్చరించారు. మండలకేంద్రంలోని పద్మశాలీ ఫంక్షన్ హాలులో సీపీఎం ఏరియా 2వ మహాసభను లక్ష్మణ్ అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఏరియా కార్యదర్శి నన్నేసాబ్ మూడేండ్లపాటు చేపట్టిన కార్యక్రమాల నివేదికను వినిపించారు. అంతకుముందు రుద్రూర్ బస్టాండ్ చౌరస్తాలో సీనియర్ నాయకుడు నాగనాథ్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. సీపీఎం జాతీయ ప్రధానకార్యదర్శి సీతారాం ఏచూరి చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు గంగాధర్, సాయాగౌడ్, రాములు, సాయిబాబు, లక్ష్మణ్, సుశీల తదితరులు పాల్గొన్నారు.

కులగణన చేపట్టాలని జీవో విడుదలపై హర్షం

ఖలీల్‌వాడి, అక్టోబర్ 16 : కులగణన చేపట్టాలని ప్రభుత్వం జీవో నంబర్ 18 జారీ చేయడంపై జిల్లా బీసీ సంక్షేమ సంఘం హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా నగరంలోని వినాయక్‌నగర్‌లో ఉన్న అంబేద్కర్, మహాత్మా జ్యోతీబాపూలే విగ్రహాలకు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూస ఆంజనేయులు ఆధ్వర్యంలో బుధవారం క్షీరాభిషేకం చేసి పూలమాలు వేశారు. కార్యక్రమంలో బీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కరిపె రవీందర్, బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి బస్వరాజ్, యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు విజయ్, కార్యదర్శి విష్ణు, నాయకులు దారం భూమన్న, శ్రీనివాస్, శ్రీలత, మురళి పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న విద్యుత్ అధికారులకు సన్మానం

పొతంగల్, అక్టోబర్ 16 :మండలంలోని విద్యుత్ అధికారులు బదిలీ కాగా.. సబ్‌స్టేషన్ వద్ద వారికి సిబ్బంది బుధవారం వీడ్కోలు పలికింది. పొతంగల్ ఏఈ నర్సారెడ్డి నిజామాబాద్ సుభాష్‌నగర్‌కు బదిలీ అయ్యారు. లైన్ ఇన్‌స్పెక్టర్ విజయ్ రెంజల్‌కు బదిలీ కాగా ఆయన స్థానంలో మీరా, లైన్ ఇన్‌స్పెక్టర్ శివప్రసాద్ బోధన్ రూరల్‌కు బదిలీ కాగా ఆయన స్థానంలో సత్యనారాయణ వచ్చారు. ముగ్గురు లైన్‌మెన్‌లు గజానంద్ జాన్కంపేట్, బాలరాజు బోధన్ టౌన్, శివ లింగమయ్య బోధన్ టౌన్-2కు బదిలీ అయ్యారు. వారిని సన్మానించి వీడ్కోలు పలకడంతోపాటు బదిలీపై వచ్చిన వారిని సైతం సన్మానించారు.

జీవాలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

జక్రాన్‌పల్లి/ పొతంగల్/ మాక్లూర్/బాల్కొండ/నవీపేట, అక్టోబర్ 16 : పశువులకు తప్పకుండా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని జిల్లా పశువైద్య, పశుసంవర్ధకశాఖ అధికారి జగన్నాథ్‌రావు అన్నారు. మాక్లూర్ మండలంలోని మదన్‌పల్లి, మదన్‌పల్లి క్యాంపులో బుధవారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా పశువైద్య, పశుసంవర్ధకశాఖ అధికారి తనిఖీ చేశారు. ఈసందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పశువైద్యాధికారులు కిరణ్‌దేశ్‌పాండే, ఉమామహేశ్వర్, కల్యాణి, పాష, సిబ్బంది పాల్గొన్నారు. బాల్కొండ మండల కేంద్రంలోని నడిమి గల్లీ, ఆర్మూర్ గల్లీలో 240 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు పశు వైద్యాధికారి గౌతంరాజు తెలిపారు. గురువారం బాల్కొండ పోచమ్మ గల్లీలోని పశువులకు టీకాలు వేస్తామని తెలిపారు. రైతులు అందుబాటులో ఉండి పశువులకు టీకాలు వేయించాలని కోరారు. నవీపేట మండలంలోని అబ్బాపూర్(ఎం), ఆభంగపట్నం గ్రామాల్లో పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేశారు. వైద్యాధికారి నరేందర్ మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో 78 తెల్ల జాతి పశువులు, 216 నల్ల జాతి పశువులకు టీకాలు వేశామని అన్నారు. కార్యక్రమంలో సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

దోమలెడ్గిలో పశువులకు టీకాలు వేస్తున్న పశువైద్యులు

జక్రాన్‌పల్లి మండలంలోని కలిగోట్‌లో జీవాలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను జూనియర్ వెటర్నరీ అధికారిణి శశిరేఖ ఆధ్వర్యంలో వేశారు. గ్రామంలో 840 గేదెలు, 39 ఆవులకు టీకాలు వేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో అనిల్, రాజ్‌కుమార్, పద్మారావు, గ్రామకమిటీ సభ్యులు, పాడి రైతులు పాల్గొన్నారు. పొతంగల్ మండలంలోని దోమలెడ్గిలో పశువైద్యాధికారి సురేశ్ ఆధ్వర్యంలో జీవాలకు టీకాలు వేశారు. కార్యక్రమంలో వైద్యులు సుధీర్ గౌడ్, గోపాల మిత్ర తుకారాం, సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని బీడీ కార్మికుల ధర్నా

శివాజీ బీడీ కంపెనీ ఎదుట నిరసన తెలుపుతున్న బీడీ కార్మికులు, ఐఎఫ్‌టీయూ నాయకులు

ఖలీల్‌వాడి, అక్టోబర్ 16 : శివాజీ కంపెనీ బీడీ కార్మికులు ఎదుర్కొంటున్న తునికాకు, పని దినాలు, వేజ్ స్లిప్స్, తదితర సమస్యలు పరిష్కరించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో లేబర్ కమిషనర్ కార్యాలయం ఎదుట బుధవారం ధర్నా నిర్వహించారు. అనంతరం అసిస్టెంట్ లేబర్ కమిషనర్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకుడు వనమాల కృష్ణ మాట్లాడుతూ.. శివాజీ బీడీ కంపెనీ యాజమాన్యం బీడీలు చుట్టే కార్మికులకు నెలలో కేవలం 8 నుంచి 12 పనిదినాలు మాత్రమే ఇస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సానుకూల నిర్ణయం రాకపోతే ఆందోళనకు సిద్ధమవుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు నరేందర్, రాజేశ్వర్, వెంకన్న, ముత్తెన్న, సుధాకర్, కిషన్, మల్లేశ్, సాయన్న, మురళి, మల్లన్న, భారతి, లలిత, అమూల్య, సావిత్రి, స్వప్న, జమున, లక్ష్మి, సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

చిక్కడ్‌పల్లిలో కుక్కల స్వైరవిహారం

రుద్రూర్, అకోబర్ 16 : మండలంలో కుక్కల స్వైరవిహారంతో ప్రజలు జంకుతున్నారు. గ్రామాల్లో కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతుండడంతో దారిన వెళ్లే వారు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇటీవల కుక్కల దాడుల్లో ఎంతో మంది గాయాలపాలు కాగా కొంతమంది చిన్నారులు ప్రాణాలు సైతం కోల్పోయారు. కుక్కలు దాడులకు పాల్పడుతుండడంతో రోడ్డుపై వెళ్లే వారు జంకుతున్నారు. చిక్కడ్‌పల్లి రహదారిపై ఉదయం, సాయంత్రం కుక్కల గుంపు రహదారిపై నిలవడంతో వ్యాయామం, వాకింగ్, జాగింగ్ కోసం వెళ్లేవారు, పాలు పోసేందుకు వెళ్లే పాడిరైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సంబంధిత అధికారులు స్పందించి, కుక్కల బెడదను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.

చిక్కడ్‌పల్లిలో నడి రోడ్డుపై గుంపుగా కుక్కలు

మద్యం తాగి పట్టుబడిన ఒకరికి మూడురోజుల జైలుశిక్ష

వినాయక్‌నగర్, అక్టోబర్16 : మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారికి కోర్టు జరిమానా, జైలు శిక్ష విధించింది. నిజామాబాద్ ట్రాఫిక్ ఏసీపీ నారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. ఇటీవల చేపట్టిన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వాహనదారులకు ట్రాఫిక్ సీఐ వీరయ్య కౌన్సెలింగ్ నిర్వహించి, మార్నింగ్‌కోర్టులో నిజామాబాద్ సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ అహ్మద్ మొహీయుద్దీన్ ఎదుట బుధవారం హాజరుపర్చారు. ముగ్గురు వాహనదారులకు రూ.7,100 జరిమానా విధించారని, మరో నిందితుడికి మూడు రోజుల జైలుశిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.

వాగులో వృద్ధురాలి మృతదేహం లభ్యం

రాజవ్వ (ఫైల్)

వినాయక్‌నగర్, అక్టోబర్ 16 : నాలుగు రోజుల క్రితం అదృశ్యమైన వృద్ధురాలి మృతదేహం వాగులో లభ్యమైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నిజామాబాద్ రూరల్ పరిధిలోని గూపన్‌పల్లి గ్రామానికి చెందిన పానుగంటి రాజవ్వ (85) నాలుగు రోజులుగా కనిపించడంలేదని ఆమె కుటుంబ సభ్యులు రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు.. ఆమె కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో గూపన్‌పల్లి వాగులో ఓ మహిళ డెడ్ బాడీ ఉన్నట్లు గుర్తించిన గ్రామస్తులు.. పోలీసులకు సమాచారం అందించారు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు స్థానికుల సహాయంతో వాగులో నుంచి మృతదేహాన్ని బయటికి తీశారు. మృతదేహం అదృశ్యమైన రాజవ్వదిగా గుర్తించి, ఆమె కుటుంబసభ్యులకు సమాచారం అదించారు. మృతదేహాన్ని జిల్లా ప్రభుత్వ దవాఖాన మార్చురీకి తరలించి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఫుడ్ సైన్స్ కళాశాలలో వరల్డ్ ఫుడ్ డే

రుద్రూర్, అక్టోబర్ 16 : మండలకేంద్రంలోని ఆహారశాస్త్ర సాంకేతిక కళాశాలలో వరల్డ్ ఫుడ్ డేను బుధవారం నిర్వహించారు. విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ ఫుడ్ ఇండస్ట్రీ అధినేత వెంకటేశ్ హాజరుకాగా ఆయనను సత్కరించారు. కార్యక్రమంలో అసోసియేట్ డీన్ కల్పన, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

జీనియస్ పాఠశాలలో కలాం జయంతి

డిచ్‌పల్లి, అక్టోబర్ 16 : మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతిని మండలంలోని ధర్మారం(బీ) టెక్నోస్కూల్‌లో బుధవారం నిర్వహించారు. కలాం చిత్రపటానికి కరస్పాండెంట్ గంగారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో, రాష్ట్రపతిగా అబ్దుల్ కలాం దేశానికి అందజేసిన సేవలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

యాసిడ్ తాగిన వ్యక్తి మృతి

వినాయక్‌నగర్, అక్టోబర్ 16 : ఆర్థిక ఇబ్బందులతో మనస్తాపం చెంది యాసిడ్ తాగిన వ్యక్తి చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందాడు. నిజామాబాద్ రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని రామ్‌నగర్ కాలనీకి చెందిన షేక్ బాజీ(54) ఈ నెల 14న ఇంట్లో యాసిడ్ తాగి ఆత్మహత్యకు యత్నించాడు. కుటుంబీకులు చికిత్స కోసం ప్రభుత్వ దవాఖానకు తరలించగా.. చికిత్స పొందుతూ మృతిచెందాడు. రూరల్ ఎస్సై ఆరిఫ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఏబీవీపీ ఆధ్వర్యంలో హెల్ప్‌డెస్క్

డిచ్‌పల్లి, అక్టోబర్ 16 : ఏబీవీపీ – టీయూ ఆధ్వర్యంలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వద్ద హెల్ప్‌డెస్క్‌ను బుధవారం ఏర్పాటు చేశారు. తెలంగాణ యూనివర్సిటీలో సీజీజెట్ సెకండ్ ఫేస్ ద్వారా ప్రవేశాలు పొందుతున్న విద్యార్థుల సందేహాల నివృత్తి చేసేందుకు హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేసినట్లు అధ్యక్షుడు సాయికుమార్ తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు అనిల్, నాయకులు అజయ్ పాల్గొన్నారు.

రైతు సదస్సును విజయవంతం చేయాలి

సిరికొండ, అక్టోబర్ 16 : జిల్లాకేంద్రంలోని నీలం రాంచంద్రయ్య భవన్‌లో రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 18న నిర్వహించే రైతు అవగాహన సదస్సును విజయవంతం చేయాలని ఏఐకేఎంఎస్ ఆర్మూర్ డివిజన్ కార్యదరి కారల్‌మార్క్స్ కోరారు. మండల కేంద్రంలో బుధవారం ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల పట్ల అవలంభిస్తున్న రైతు వ్యతిరేక విధానాల ఫలితంగా వ్యవసాయ రంగం సంక్షోభంలోకి వెళుతున్నదన్నారు.

పలు గ్రామాల్లో ఎంపీడీవో పర్యటన

ఇందల్వాయి, అక్టోబర్ 16 : మండలంలోని నల్లవెల్లి, స్టేషన్ తండా, గౌరారం గ్రామాల్లో ఎంపీడీవో లక్ష్మారెడ్డి బుధవారం పర్యటించారు. ఆయా గ్రామాల్లోని డంపింగ్ యార్డు, డ్రైనేజీతోపాటు గుంతలమయమైన రోడ్లను పరిశీలించారు. డ్రైనేజీలను శుభ్రం చేసి, చెత్తను డంపింగ్ యార్డుకు తరలించాలని కార్యదర్శులకు సూచించారు. గ్రామాల్లో తాగునీటితోపాటు ఇతర సమస్యలు తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఆయన వెంట ఎంపీవో రాజ్‌కాంత్‌రావు, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

భూములను రెగ్యులరైజ్ చేసుకోవాలి

ధర్పల్లి, అక్టోబర్ 16 : తమ భూములు, స్థలాలకు సంబంధించి ఇదివరకు దరఖాస్తు చేసుకున్నవారు ఎల్ఆర్ఎస్ కింద నిర్ణీత రుసుము చెల్లించి రెగ్యులరైజేషన్ చేసుకోవాలని ఎంపీడీవో బాలకృష్ణ సూచించారు. మండలంలోని వాడి, హోన్నాజీపేట్ గ్రామాల్లో ఆయన బుధవారం పర్యటించి, ఎల్ఆర్ఎస్‌పై అవగాహన కల్పించారు. మండలంలో ఎల్ఆర్ఎస్ కింద సుమారు 635 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. అనంతరం అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా చేపడుతున్న నిర్మాణ పనులను పరిశీలించారు.

సైబర్‌నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

అవగాహన కల్పిస్తున్న ఎస్సై రామ్, పోలీసు కళాబృందం సభ్యులు

సిరికొండ, అక్టోబర్ 16 : ప్రజలు సైబర్‌నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఎస్సై రామ్ అన్నారు. మండలంలోని వర్జన్‌తండాలో పోలీసు కళాబృందం ఆధ్వర్యంలో పలు అంశాలపై బుధవారం సాయంత్రం అవగాహన కల్పించారు. సైబర్ నేరాలు, మూఢనమ్మకాలు, గంజాయి అరికట్టడం, హెల్మెట్ ధారణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. పోలీసు కళాబృందం సభ్యులు ఆటపాటల రూపంలో అవగాహన కల్పించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.

చక్కెర ఫ్యాక్టరీని తెరిపించాలి

మాట్లాడుతున్న నాయకులు

మాక్లూర్, అక్టోబర్16: సారంగాపూర్‌లోని నిజాం చక్కెర ఫ్యాక్టరీని ప్రభుత్వం వెంటనే తెరిపించాలని ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి దేశెట్టి సాయారెడ్డి, మండల కార్యదర్శి కృష్ణాగౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని బోర్గాం(కె) గ్రామంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. సారంగాపూర్ ఫ్యాక్టరీని బెల్లం ఫ్యాక్టరీగా మార్చి ప్రభుత్వమే నడిపించాలన్నారు. ఫ్యాక్టరీని ప్రారంభిస్తే వేలాది రైతు కుటుంబాలు జీవనోపాధి పొందుతాయని అన్నారు. కనీస మద్దతు ధరల గ్యారెంటీ చట్టాన్ని పార్లమెంట్‌లో ఆమోదించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పీవోడబ్ల్యూ డివిజన్ కార్యదర్శి అనురాధ, గంగాధర్, సరోజన, లక్ష్మణ్, కమల తదితరులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న విద్యార్థులు

ఆర్మూర్‌టౌన్, అక్టోబర్16: ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని కోరుతూ క్షత్రియ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు పట్టణంలోని తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ గజానన్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం అందించే ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ఆధారపడి చాలా మంది విద్యార్థులు విద్యను కొనసాగిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం రీయింబర్స్‌మెంట్ మంజూరు చేయకపోవడంతో కళాశాల యాజమాన్యం తమను పరీక్షలకు అనుమతించడం లేదన్నారు. ప్రభుత్వం స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు.

ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయాలి

మాట్లాడుతున్న ఎంపీడీవో రాజశ్రీనివాస్

మోర్తాడ్, అక్టోబర్ 16: అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయాలని కమ్మర్‌పల్లి ఎంపీడీవో రాజశ్రీనివాస్ సూచించారు. కమ్మర్‌పల్లి మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన జీపీ కార్యదర్శుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రత్యేకాధికారుల ఆధ్వర్యంలో ఇందిరమ్మ కమిటీల ఏర్పాటును పూర్తిచేయాలని చెప్పారు. పెండింగ్‌లో ఉన్న ఎల్ఆర్ఎస్‌ను పూర్తి చేయాలని, కార్మికులు ప్రతిరోజూ పారిశుద్ధ్య పనులు నిర్వహించేలా చూడాలని చెప్పారు. ఉపాధిహామీ పనుల ప్రణాళికను సిద్ధం చేయాలని సూచించారు. కార్యదర్శులు శాంతికుమార్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

మిత్రుడి కూతురు పెండ్లికి ఆర్థిక సాయం

ఆర్థిక సాయం అందజేస్తున్న యువకులు

వేల్పూర్, అక్టోబర్ 16: మండల కేంద్రానికి చెందిన శ్రీరాం సతీశ్ అనారోగ్యంతో గతంలో మృతి చెందాడు. సతీశ్ కూతురు వివాహం బుధవారం ఆర్మూర్ మండలం గగ్గుపల్లిలో నిర్వహించారు. సతీశ్ చిన్ననాటి స్నేహితులు అంతా కలిసి వధువుకు రూ.75 వేల ఆర్థిక సాయం అందజేశారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో సతీశ్ చిన్ననాటి స్నేహితులు, రెడ్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

విధుల్లోకి కొత్త ఉపాధ్యాయులు



రెంజల్‌లో నియామక పత్రాన్ని అందజేస్తున్న మండల నోడల్ అధికారి ఆంజనేయులు

భీమ్‌గల్ మండలానికి వచ్చిన కొత్త టీచర్లు

మోర్తాడ్/ రెంజల్/ నవీపేట/ భీమ్‌గల్, అక్టోబర్16: నూతనంగా ఉద్యోగాలు పొందిన ఉపాధ్యాయులు కమ్మర్‌పల్లి మండలంలో వారికి కేటాయించిన పాఠశాలల్లో బుధవారం చేరారు. ఈమేరకు ఎంఈవో ఆంధ్రయ్యకు రిపోర్టు చేశారు. ప్రాథమిక పాఠశాలలు, ప్రాథమికోన్నత పాఠశాలలో నలుగురు స్కూల్ అసిస్టెంట్లు, ఒకరు తెలుగు పండిత్, 15 మంది ఎస్జీటీలు, ఉన్నత పాఠశాలల్లో ఏడుగురు జాయినింగ్ రిపోర్టులు ఇచ్చినట్లు ఎంఈవో ఆంధ్రయ్య తెలిపారు. రెంజల్ మండలానికి 13 మంది కొత్త ఉపాధ్యాయులు వచ్చినట్లు మండల నోడల్ అధికారి ఆంజనేయులు తెలిపారు. 10 మంది ఉపాధ్యాయులు వివిధ పాఠశాలల్లో చేరారని తెలిపారు. నవీపేట మండలంలోని వివిధ పాఠశాలల్లో నూతన ఉపాధ్యాయులు చేరారని ఎంఈవో అశోక్ తెలిపారు. పీఆర్టీయూ మండల శాఖ ఆధ్వర్యంలో వారిని సన్మానించారు. భీమ్‌గల్ మండలంలో కొత్త టీచర్లు విధుల్లో చేరినట్లు ఎంఈవో స్వామి తెలిపారు. వారికి పీఆర్టీయూ నాయకులు స్వాగతం పలికారు. పొతంగల్ మండలానికి 27 మంది కొత్త ఉపాధ్యాయులు వచ్చినట్లు ఎంఈవో శంకర్ తెలిపారు. కోటగిరి మండలానికి 14 మంది ఉపాధ్యాయులు వచ్చినట్లు ఎంఈవో శ్రీనివాస్‌రావు తెలిపారు.

పాఠశాలకు కుర్చీల వితరణ

బోధన్ రూరల్, అక్టోబర్ 16: సాలూరా మండలంలోని తగ్గెల్లి ప్రభుత్వ పాఠశాలకు ప్రధానోపాధ్యాయుడు ధన్‌రాజ్ మిత్రులు హైదరాబాద్‌కు చెందిన ఐలేశ్వర్‌రావు, సాలూరా గ్రామానికి చెందిన రాజు పది కుర్చీలను బుధవారం అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

బాల్కొండ, అక్టోబర్ 16: ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు బుధవారం కిసాన్‌నగర్‌లోని సీడ్ కంపెనీలో టీయూసీఐలో ఐఎఫ్‌టీయూ విలీన సభ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ నాయకులు పి.మనోజ్ కుమార్, దేవీదాస్, రాజేశ్వర్, సుదర్శన్ పాల్గొన్నారు.

ఆహార పొట్లాల పంపిణీ

ఆహార పొట్లాలను పంపిణీ చేస్తున్న క్లబ్ సభ్యులు

ఆర్మూర్‌టౌన్, అక్టోబర్16: ప్రపంచ ఆహార దినోత్సవం సందర్భంగా బుధవారం లయన్స్ క్లబ్ ఆఫ్ నవనాథపురం ఆర్మూర్ ఆధ్వర్యంలో పేదలకు ఆహార పొట్లాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు పృథ్వీరాజ్, సభ్యులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రభుత్వము
జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి కార్యాలయము-నిజామాబాద్
లేఖ నెం. Lr.No.17944/N1/2024 తేది: 28.09.2024
ADMISSION NOTIFICATION - 2024-25
డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ Telangana State హైదరాబాద్ గారి ఆదేశానుసారము ఈ క్రింది ఇనిస్టిట్యూషన్స్‌లో* జనరల్ నర్సింగ్ మిడ్‌వైఫరి కోర్సుకు (GNM) స్త్రీ, పురుష అభ్యర్థుల నుండి దరఖాస్తుల కోరబడుచున్నవి. Last Date: 17.10.2024

క్ర.సం.	ఇనిస్టిట్యూట్ పేరు	కోర్సు	విద్యార్హత	మొత్తం సీట్లు	ప్రభుత్వ కోటా	మేనేజ్‌మెంట్ కోటా
1.	తిరుమల నర్సింగ్ స్కూల్ ధర్మారం (బి)	GNM 3 Yrs.	ఇంటర్మీడియట్ (Any Group),MPHW పాస్	60	36	24
2.	తిరుమల నర్సింగ్ స్కూల్ నిజామాబాద్ Cell: 9492214007 9866215061	GNM 3 Yrs.	ఇంటర్మీడియట్ (Any Group) MPHW పాస్	60	36	24

ధరఖాస్తు చేయు విధానము: డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ TS హైద్రాబాద్ Online లో admission Application form fill up చేసి దాని ప్రతిని Download చేసుకొని తేది 19/10/2024 సాయంత్రం 5.00pm లోపు సంబంధిత ఇనిస్టిట్యూషన్స్‌లో లేదా DM & HO గారి Office నిజామాబాద్‌లో సమర్పించవలెను.
నోట్: ప్రభుత్వ కోటాలో సీటు పొందిన విద్యార్థికి అర్హులైన వారికి Scholorship సౌకర్యము కలదు.
సం/- జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి, నిజామాబాద్

కొనసాగుతున్న ఎల్ ఆర్ ఎస్ సర్వే

సర్వే చేస్తున్న పంచాయతీ కార్యదర్శి జాకీర్

ఏర్గట్ల, అక్టోబర్ 16: మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి జాకీర్ తన సిబ్బందితో కలిసి బుధవారం ఎల్ఆర్ఎస్ సర్వే నిర్వహించారు. గ్రామంలో 72 మంది ఎల్ఆర్ఎస్ కోసం గతంలో దరఖాస్తు చేసుకున్నారని, దరఖాస్తుదారుల ఇంటికి వెళ్లి పూర్తి వివరాలు ఆన్‌లైన్ చేస్తున్నట్లు తెలిపారు. జీపీ సిబ్బంది వెంకటేశ్, సాయన్న, రఫీ తదితరులు పాల్గొన్నారు.

బోరు బావి తవ్వకం పనులు ప్రారంభం

ఏర్గట్ల, అక్టోబర్ 16: మండలంలోని బట్టాపూర్‌లో ఉన్న ఖబరస్తాన్ వద్ద బోరు బావి తవ్వకం పనులను కాంగ్రెస్ నాయకుడు ఎస్‌కే పెద్ద కరీం పార్టీ నాయకులతో కలిసి బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ సాయిబాబాకు నివాళి

శక్కర్‌నగర్, అక్టోబర్ 16: హక్కుల ఉద్యమకారుడు, సామాజిక కార్యకర్త, ఢిల్లీ యూనివర్సిటీ విశ్రాంత ప్రొఫెసర్ జీఎన్ సాయిబాబా సంస్మరణ సభను బుధవారం మానవ హక్కుల వేదిక, వివిధ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బోధన్ పట్టణంలో నిర్వహించారు. ప్రొఫెసర్ సాయిబాబా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మానవహక్క